నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ రీజియన్
బుధవారం | డిసెంబర్ 20,2023 | www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-భువనగిరిరూరల్

జెడ్పీ కార్యాలయంలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మంగళవారం భువనగిరి మండలం ఆకుతోట బావి తండా గ్రామానికి చెందిన కృష్ణకు రూ.18వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ధనావత్ భీకు నాయక్ , స్థానిక ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మహేష్, రాజు పాల్గొన్నారు

మంత్రి సురేఖను కలిసిన ఈఓ గీతా రెడ్డి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖను యాదాద్రి ఈఓ గీతారెడ్డి మంగళవారం ఆమె చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమేను శాలువాతో సన్మానించి స్వామివారి జ్ఞాపకను ప్రసాదాలను అందజేశారు.

మహాలక్ష్మి.. మాకేది..?

- జిల్లాలో ఆర్టీసీ బస్సు వెళ్లని గ్రామాలెన్నో
- రోడ్లున్నా పట్టించుకోని అధికారులు
- తమ గ్రామాలకు బస్సులు నడపాలని వేడుకోలు
- ఆటోలను ఆశ్రయిస్తున్న గ్రామస్తులు



కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టింది. దీంతో రాష్ట్రంలోని అనేక గ్రామాలు, పట్టణాలు, తండాల ప్రజలు ఆ సౌకర్యాన్ని వినియోగించుకొని చార్జీలు లేకుండా ప్రయాణిస్తున్నారు. ఈ పథకం వల్ల తమకు ఎంతో లబ్ది కలుగుతుందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే, నల్లగొండ జిల్లాలోని అనేక గ్రామాలు, తండాల మహిళలు మాత్రం ఈ పథకానికి దూరమవుతున్నారు. దీనికి కారణం ఆ గ్రామాలు, తండాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించకపోవడమే. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపి తమను పథకానికి అర్హులను చేయాలని మహిళలు కోరుతున్నారు.

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేస్తుంది. ఈ నెల 9న మహాలక్ష్మి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పథకం కింద మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా చార్జీలు లేకుండా జీరో టికెట్‌తో మహిళలు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఈ పథకానికి మహిళల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇంతవరకు బాగానే ఉంది. కానీ, నల్లగొండ జిల్లాలోని అనేక గ్రామాలకు ఇప్పటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. వారు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే కాలినడకనో, ఆటోలు, ప్రయివేటు వాహనాల్లోనే సమీపంలోని ప్రాంతాలకు వెళ్లి అక్కడ నుంచి బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో మారుమూల గ్రామాల వాసులకు మహాలక్ష్మి పథకం అందని ద్రాక్షగా మిగిలింది.

నల్లగొండ జిల్లాలోని మొత్తం 844 గ్రామాలు ఉండగా అందులో 293 గ్రామాలకు బస్సు సౌకర్యం కొరవడింది. ప్రధానంగా తండాలకు ఆర్టీసీ బస్సు అందనంత దూరంలో ఉండటంతో గిరిజనులు మహాలక్ష్మి పథకానికి దూరమవుతున్నారు.

ఆదాయం రావడం లేదని....

ఆదాయం సరిగా రావడం లేదని ఉద్దేశంతో జిల్లాలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపడం మానేసింది. కరోనా అనంతరం పెద్ద సంఖ్యలో పల్లెలకు బస్సులను నిలిపివేసిన ఆర్టీసీ తిరిగి ఆయా రూట్లలో పునరుద్ధరించడంలో వెనుకడుగు వేసింది. ఆదాయం రావడం లేదని, రహదారి సౌకర్యం సరిగా లేదనే కారణాలతో బస్సులను పూర్తి స్థాయిలో నిలిపివేయడం వల్ల పల్లె ప్రజానీకానికి ప్రజా రవాణా వ్యవస్థ దూరమవుతోంది.

మచ్చుకు కొన్ని

నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి నర్సింగ్ పట్ల, శనిగూడెం, అప్పాజీపేట, బుద్ధారం, కొత్త పల్లి, అనంతారం, గ్రామాలకు బస్సు వెళ్లడం లేదు. దీంతో మహిళలు ఆటోలో ప్రయాణిస్తున్నారు. జిల్లా కేంద్రానికి రావాలంటే రానుపోను రోజుకు 50 రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మునుగోడు మండలంలోని పులిపలుపుల, కల్వలపల్లి, చోల్లెడు, గ్రామానికి బస్సు సౌకర్యం లేదు. ఫలితంగా ఆ గ్రామస్తులు తమ గ్రామం నుంచి ఎక్కడికి వెళ్లాలన్న 5కిలో మీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తుంది. ప్రధానంగా కళాశాల, పాఠశాల విద్యార్థులు 5 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తిప్పర్తి మండలంలోని పజ్జూర్ ఎల్లమ్మ గూడెం మామిడాల, గ్రామాలకు మాడుగుల పల్లి మీదుగా నల్లగొండ మిర్యాలగూడ డిపోలకు చెందిన బస్సులు నడిచేవి. కరోనా కాలం నుంచి ఆ బస్సులు నిలిపివేయడంతో ఆ గ్రామాల ప్రజలు ఆటోలకు రానుపోను 60 రూపాయలు చార్జీలు చెల్లిస్తున్నారు. కనగల్ మండలంలోని ధర్వేశిపురం, మంచినీళ్ల బావి, దోరేపల్లి, పగిడిమర్రి, శబ్దుల్లాపురం, రేగట్టే, గ్రామాలకు

బస్సు సౌకర్యం లేదు. ఈ గ్రామాలు ప్రధాన రహదారికి 3 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆటోకు వెళ్లాలంటే.. రానుపోను ఒక్కరికి రూ.40 ఖర్చు అవుతుందంటున్నారు. మర్రిగూడ మండలంలోని అజ్జలపురం, చర్లగూడెం, వెంకపల్లి, బొజ్జ తండా తోపాటు 10 తండాలకు బస్సు సౌకర్యం లేదు. ఈ తండావాసులు మండల కేంద్రానికి చేరాలంటే రాను పోను 50 రూపాయలు ప్రయివేటు వాహనాలకు చెల్లిస్తూ మహాలక్ష్మి పథకానికి దూరమవుతున్నారు.

మహాలక్ష్మి'కి దూరమవుతున్నాం...
ఇరిగి ముత్తమ్మ,
తాస్కాని గూడెం (చండూరు మండలం)



గ్రామానికి బస్సు సౌకర్యం లేని కారణంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకానికి దూరమవుతున్నాము. ఉచిత బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ.. ఆటోలకు ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది.

కరోనా నుంచి మా ఊరుకు బస్సు రావడం లేదు...
కొప్పుల ధనమ్మ, రేగట్టే (కనగల్ మండలం)



కరోనా సమయం నుంచి మా ఊరు రేగట్టేకు బస్సు రావడం లేదు. బస్సు కోసం ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకానికి దూరమవుతున్నాము. బస్సు ఎక్కాలంటే.. ఆటోలో వెళ్లి బస్సు ఎక్కాల్సి వస్తుంది.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- కొత్త ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ అభినందనలు
- యాదాద్రిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



నవతెలంగాణ-యాదగిరి గుట్ట

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గం అభినందనలు తెలియజేసింది. రాష్ట్రాభివృద్ధికి, ప్రజల, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషి చేయాలని కార్యవర్గ సమావేశం విజ్ఞప్తి చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రిలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య గత కార్యకలాపాలపై నివేదిక సమర్పించారు. ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంలో గత పదేళ్లుగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గత ప్రభుత్వం పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. ప్రధానంగా జర్నలిస్టులక ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, పూర్తి స్థాయిలో హెల్త్ కార్డులు జారీ చేయాలని, పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఫెడరేషన్ బలోపేతానికి వెంటనే అన్ని జిల్లాల కమిటీల కార్యవర్గ సమావేశాలు నిర్వహించి కార్యాచరణతో ముందుకు సాగాలని సమావేశం జిల్లా కమిటీలకు సూచించింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని స్వరాష్ట్రం సాధన కోసం తమ కాలాలు గళాలను చివరికి ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పాత్రికేయులకు కేసీఆర్ ప్రభుత్వం మొండిచేయి చూపిందని ధ్వజమెత్తారు. గత తొమ్మిదేళ్ళుగా జర్నలిస్టులకు ఎలాంటి మేలు చేయకపోగా... అడుగడుగునా అవమానాలు, ఛీత్కారాలు, దాడులు దౌర్జన్యాలు, అక్రమ కేసులత ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో జరిగినన్ని అవమానాలు, అన్యాయాలు జర్నలిస్టులకు ఎన్నడూ జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ... జర్నలిస్టులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలు చేశామని, అయినా కేసీఆర్ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ బలంగా ఉందని, రాబోయే రోజుల్లో మరింత బలోపేతం కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, చంద్రశేఖర్, గుడిగ రఘు, విజయానందరావు, వివేకానంద, దయాసాగర్, రాజశేఖర్, బిక్షపతి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పేరబోయిన నర్సింహ్మా, కార్యదర్శి జలంధర్ తదితరులతో పాటు పలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కుంభం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు మంగళవారం భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పూల బోకే అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు

శ్రీనివాసరావు మృతి బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) నాయకులు పోటు శ్రీనివాస రావు అకాల మృతి మరింత బాధకరమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.మంగళవారం కొక్కిరేణి గ్రామంలో పార్టీ నాయకులు పోటు శ్రీనివాసరావు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసరావు పార్టీ ఆశయా లకు కట్టుబడి పనిచేశారని కొనియాడారు.గ్రామంలో పార్టీ బలోపేతం కోసం ఎంతగానో కృషి చేశారని చెప్పారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీనివాసరావు తండ్రి స్వాతంత్ర్య సమరయోధులు పోటు పుల్లయ్యతో మాట్లాడి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు దేవరంవెంకటరెడ్డి, మిట్టగణుపుల ముత్యాలు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, నందిగామ సైదులు,గల్లా సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే నా ఏజెండా

- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజల సమస్యల పరిష్కారమే నా ఎజెండా అని ,దానిపై రాజీలేని పోరాటం చేస్తానని స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.మంగళవారం నియోజకవర్గకేంద్రంలో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలో నెలకొన్న రోడ్లు, నీళ్లు, కరెంటు తదితర సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అన్నారు.ఇప్పటికే పలు గ్రామాలలో సర్పంచులు చేసిన పనులకు అధికారులు ఎంబీలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎస్సీ సబ్‌ప్లాన్ కింద విడుదలైన నిధులను వేరే అభివృద్ధి పనులకు మళ్లించడం సబబు కాదన్నారు.సర్పంచులు చేసిన పనులకు గ్రామపంచాయతీ తీర్మానాలు ఉంటే బిల్లులు చేయాలని ఆదేశించారు.గ్రామాలలో క్రీడాప్రాంగణాలకు ఎస్సీ నిధులను వాడడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రజలకు మంచి ప్రజా పరిపాలన అందించేందుకు తన వంతు సేవ చేస్తానని తెలిపారు.ఈ నియోజకవర్గ ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించడంతో నా జీవితం ధన్యమైందన్నారు.అధికారులు గత ప్రభుత్వంలో లాగా భయపడకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకుండా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో విద్యుత్ స్తంభాల శిథిలావస్థలో ఉన్న లూజు లైన్లను పునరుద్ధరించాలన్నారు.మిషన్ భగీరథ విషయంలో అధికారులు పొరపాట్లు చేయడం వల్ల చాలా గ్రామాలలో మిషన్ భగీరథ నీరు ఇంటింటికి అందించడం లేదన్నారు. రైతులు వరి పంటతో పాటు పప్పుదినుసులు సాగు చేసేలా కృషి చేయాలన్నారు. ఈ మేరకు పీఆర్ ఆర్అండ్‌బీ అధికారులతో నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన రోడ్లు నిర్మించేందుకు కృషి చేయడంతో పాటు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు .అవసరమైన రోడ్లకు ఎస్టిమేషన్ వేసి విడుదల కాకపోతే తన దృష్టికి తీసుకువస్తే సమస్యలను సంబంధిత మంత్రులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో ప్రతి ఒక్క సమస్యపై నాలుగు గంటల పాటు సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నెలకొన్న సమస్యలపై డీఈఓకు ఫిర్యాదు చేసి తక్షణమే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రతి సమావేశానికి ఉన్నతాధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు, ఉమ్మడినల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తహసీల్దార్ యాదగిరిరెడ్డి,ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, సాంఘిక సంక్షేమగురుకుల కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్రవంతి,కస్తూర్బా పాఠశాల మౌనిక పాల్గొన్నారు.



అక్రమ లేఅవుట్లపై అదనపు కలెక్టర్ ఆరా

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్, నేరేడుచర్ల పట్టణాల పరిధిలో అక్రమ లేఅవుట్ల గురించి మంగళవారం అదనపు కలెక్టర్ ప్రియాంక ఆర్డీఓ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లు అధికారులతో తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు.అక్రమ లేఅవుట్ల పరిశీలన కోసం తహసీల్దార్లు సర్వేయర్లతో టీం ఏర్పాటు చేసి ఆర్డీఓ పర్యవేక్షించాలని తెలిపారు. కమ్యూనిటీ కోసం కేటాయించిన పదిశాతం స్థలంలో ప్రకృతివనాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం అక్రమలేవుట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు హుజూర్‌నగర్ తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, మఠంపల్లి, గరిడేపల్లి తహ సీల్దార్లు, డీటీలు, టీపీఓలు, మేనేజర్లు పాల్గొన్నారు.

జాతీయ రగ్బీ క్రీడకు అండర్-14లో ప్రణతి ఎంపిక

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామానికి చెందిన కొంక ప్రణతి 8వ తరగతి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతుంది. ఈనెల 11 12 తేదీలలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేఎల్ఆర్ క్రికెట్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 బాలికల పోటీల్లో రగ్బీ క్రీడ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఎంపికైనది. ఈనెల 22 నుంచి 26వ తేదీ వరకు జాతీయస్థాయి లో జరిగే 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రగ్బీ పోటీల్లో ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌కు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ పోటీల్లో గెలిచి రాష్ట్రానికి ఉమ్మడి జిల్లాకు ఊరుకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని గ్రామ సర్పంచ్ కొర్పూరి సైదులు కొంక ప్రణతిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో వ్యాయమ ఉపాధ్యాయురాలు అంబటి రేణుక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని భూసేకరణ, పునరావస కేంద్రాల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, భూసేకరణ అధికారులు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిష్టరాయపల్లి, శివన్న గూడెం, గొట్టిముక్కల, పెండ్లిపాకల, ఉదయ సముద్రము, మొదలగు ప్రాజెక్టులలో జరుగుతున్న భూసేకరణ పనుల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేసి పునరావాసం, రీ సెటిల్మెంట్ వెంటనే చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్, మొదలగు పనుల పై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రవి, దామోదర్, ఎస్‌డీసీ యూనిట్-1 ఆఫీసర్ లీల, పీఏ-2 స్పెషల్ కలెక్టర్ శ్రీదేవి, సూపరింటెండెంట్‌లు హేమలత, రాజశేఖర్ పాల్గొన్నారు.



నేడు పోచంపల్లికి రాష్ట్రపతి రాక

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



శీతాకాల విడిదిలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ భూదాన్ పోచంపల్లిని నేడు సందర్శించనుంది. ఈ సందర్భంగా చేనేత కార్మికుల ప్రతిభను తెలుసుకోవడానికి, చేనేత రంగంలో కార్మికుల కళ నైపుణ్యాన్ని తెలుసుకోవడానికి, ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 16 మంది చేనేత కార్మికుల పరిశీలనకు ఢిల్లీకి పంపారు . అందులో ఐదు లేదా పదిమందికి పద్మశ్రీ అవార్డు, సంత కబీర్ అవార్డులకు ఎంపికైన వారిని నేరుగా ప్రతిభను తెలుసుకోనున్నారు. కృషి భూదాన్ ఉద్యమానికి నాంది పలికిన భూదాన్ పోచంపల్లిలో ప్రథమ భూదాత రామచంద్రారెడ్డి, భూదాన ఉద్యమకర్త వినోబాభావే కాంస్య విగ్రహాలను తిలకించనున్నారు భూదాన చరిత్రను తెలుసుకోనున్నారు. చేనేతకు ప్రపంచ ఖ్యాతిగాంచిన వస్త్రాల తయారీ, కార్మికుల కళ, పోచంపల్లి ఇక్కత్, పుట్టపాక, , నారాయణపేట, సిద్దిపేట, గొల్లభామ చీరలు, గద్వాల చీరలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించనున్నారు. మారుతునకాలనుగుణంగా చీరల్లో అధునాతన డిజైన్లను పరిచయం చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు రానుంది. రాష్ట్రపతి రాక ద్వారా చేనేత వస్త్రాలకు మరింత ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రానున్నట్లు చేనేత కార్మికులు భావిస్తున్నారు. కట్టుదిట్టమైన భద్రత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉదయం సుమారు 11 గంటల పది నిమిషాలకు పోచంపల్లికి హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు .గంట సమయంలో చేనేత రివర్స్ కార్మికులతో నేరుగా ముచ్చటించనున్నారు. అనంతరం వినోబాభావే వెదిరి రామచంద్ర రెడ్డి విగ్రహాలను సందర్శించనున్నారు .అనంతరం తిరిగి హైదరాబాదుకు ప్రయాణం ఉంటుంది. రాష్ట్రపతి పర్యటనలకు అన్ని రకాల భద్రత ఏర్పాట్లను అధికారులు సమీక్షించారు. కట్టుదిట్టమైన చర్యలను చేపట్టారు. మంగళవారం సెక్రెటరీ.టెక్స్టైల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రచన సావు, అలవర్తిని అరుణ్ కుమార్, వెంకటేష్ ,సెక్రటరీ పర్యవేక్షించారు. తడక రమేష్ పోలీస్ అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలును మంగళవారం వారి స్వగ్రామమైన ధర్మారంలోని నివాసంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి జనార్ధన్, మూల అశోక్‌రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య తిరుమని యాదగిరి, బత్తుల శ్రీను, హీరూ నాయక్, కిష్టనాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణానికి చెందిన గోసుల వీరబాబు పట్టణంలోని కొత్తవాళ్ల గడ్డ సమీపంలో ఉన్న ఉప్పల లక్ష్మీనారాయణ పొలాన్ని కౌలు తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్నాడు. మంగళవారం ఉదయం తన పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు పోవడంతో ఎలక్ట్రీషియన్‌ను తీసుకెళ్లి ఫీజు వేసి తిరిగి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ హ్యాండిల్‌కు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ షాక్‌తో చనిపోయాడు. మృతుని తండ్రి గోసులలింగయ్య ఫిర్యాదుమేరకు ఎస్సై హరికృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హుజూర్‌నగర్..

మున్సిపాలిటీలో మొదలైన కాంగ్రెస్ ఆట

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంతో కాంగ్రెస్ ఆట మునిసిపాలిటీలో మొదలైందని చెప్పొచ్చు. తదుపరి మంత్రివర్గంలో ఆయనకు సివిల్ సప్లై భార్య నీటిపారుదల శాఖ మంత్రిగా ముఖ్యమైన శాఖలు కేటాయించడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం అవుతుంది.ముఖ్యంగా మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి కౌన్సిలర్లు గుంజా భవాని పద్మ సతీష్ లు ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే.టీవల కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి పెండెం శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమకుమార్ సమక్షంలో రెండో వార్డు కౌన్సిలర్ జక్కుల శంభయ్య, నాల్గో వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు చేరారు. మున్సిపాలిటీలో 28 మంది కౌన్సిలర్లు ఉండగా కాంగ్రెస్ కౌన్సిలర్ సంఖ్య 14 పెరిగింది.బీఆర్ఎస్ కౌన్సిలర్ల సంఖ్య 13 కు తగ్గింది. ఒకరు సీపీఐ(ఎం) కౌన్సిలర్ ఉన్నారు.మరి కొంతమంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలలో వార్డు కౌన్సిలర్ నుండి చైర్మెన్ వరకు ఎన్నికలలో లక్షల రూపాయలు ఖర్చు చేసి గెలుపొందారు.వీరు ఎవ్వరికి కూడా ఖర్చు చేసిన డబ్బులు తిరిగి రాకపోవడం, తమ పనులు కాకపోవడం, సరైన గౌరవ మర్యాదలు మున్సిపాలిటీలో దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నార. వాళ్ళు తమ అసంతృప్తిని బయటికి వెళ్లగక్కినప్పటికీ అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న శానంపూడి సైదిరెడ్డిని ధిక్కరించే ధైర్యం లేకపోవడంతో అంతా మిన్నకుండిపోయారు.ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపొందిన తర్వాత హుజూర్‌నగర్‌లో సీఎం ఆత్మీయ సభ హుజూర్‌నగర్‌లో నిర్వహించారు.ఆ సభలో సీఎం కేసీఆర్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు, నేరేడుచర్ల మున్సిపాలిటీకి రూ.15 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చి తర్వాత మంజూరు చేశారు.తదుపరి ఎన్నికల ముందు మరోసారి హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరు చేశారు.అయినప్పటికీ ఈ పనులు పాలకవర్గం ఆమోదంతో తీర్మానాలతో చేయాల్సి ఉన్నప్పటికీ అప్పటి ఎమ్మెల్యే సైదిరెడ్డి కలెక్టర్ అనుమతితో ప్రజారోగ్య శాఖ ద్వారా ఈ పనులు చేయించడం జరిగింది.దీంతో కౌన్సిలర్లు పాలకవర్గం,చైర్‌పర్సన్ మరింత అసంతృప్తికి గురయ్యారు.మున్సిపాలిటీలో వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు పని విధానం కూడా చైర్మెన్‌కు నచ్చలేదు. ఏ నిర్ణయం చేయాల్సి వచ్చినా ఎమ్మెల్యే సైదిరెడ్డి అనుమతి తీసుకోవాల్సి రావడంతో చైర్‌పర్సన్ అర్చన అసంతృప్తితో ఉంది.తాను కేవలం కుర్చీలో ఉత్సవ విగ్రహం మాదిరిగా కూర్చుంటున్నానని తనకు తెలియకుండానే అన్ని పనులు జరిగిపోతున్నాయని ఆమె పలు సందర్భాల్లో అసహనం వ్యక్తం చేశారు.ప్రతిపని విషయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలుమార్లు ఆరోపించారు.విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే సైదిరెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేకపోయింది. ఇప్పటికే వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావుపై అవిశ్వాస తీర్మానం గతంలో అధికారులకు పంపించారు.అధికారుల నుండి ఏ విధమైన సమాచారం నిర్ణయం రాలేదు. మళ్లీ అవిశ్వాసంపై అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది.మిగిలిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరినట్టయితే తిరిగి ఏడాది తర్వాత పదవీకాలం అయిపోగానే మళ్లీ కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఉంటుందని ఆలోచన చేస్తున్నారు.ఏది ఏమైనా బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారంలోకి రావడం వల్ల బీఆర్ఎస్‌కు మున్సిపాలిటీలో బలం లేకుండాపోయే అవకాశం ఉంది.

మిలిటెంట్ కార్యకర్త పోటు శ్రీనివాసరావు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మునగాల

కమ్యూనిస్టు ఉద్యమంలో అంచలంచెలుగా ఎదిగి మిలిటెంట్ కార్యకర్తగా ప్రజలమన్ననలు పొందిన గొప్ప వ్యక్తి పోటు శ్రీనివాసరావు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.కొక్కిరేణి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని నాగార్జున్‌రెడ్డి సందర్శించి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొని ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రజా సమస్యలపై పనిచేయడంతో పాటు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందు తీసుకోవడంలో ఆయన పాత్ర అద్వితీయమన్నారు. కొన్నేండ్లుగా అనారోగ్యానికి గురైనప్పటికీ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల అసంచలమైన విశ్వాసం కలిగిన శ్రీనివాసరావు అని కొనియాడారు.ఆయన మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోటగోపి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట్‌రెడ్డి,మిట్టగడుపుల ముత్యాలు,వేల్పుల వెంకన్న,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందా చంద్రయ్య,



రైతు సంఘం నాయకులు ఎస్‌కె.సైదా, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పోటు లక్ష్మయ్య, పోటు దుర్గారావు, పోటు వెంకటరామయ్య, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, గల్లా సుధాకర్, నిడిగొండ శంభయ్య, మాజీ సర్పంచ్ రావులపెంటవెంకన్న, అంబటి భిక్షం,యానాల సోమయ్య, ములకలపల్లి సైదులు, రేఖ లింగయ్య, మామిడి గురుమూర్తి, ములకలపల్లి నాగరాజు, పాల్గొన్నారు.



సంప్రదాయ జానపద నృత్యాలలో ప్రతిభ కనబరిచిన మీనాక్షి శ్రీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న మీనాక్షి శ్రీ సంప్రదాయ జానపద నృత్యాలు విశేష ప్రతిభ కనబరుస్తున్నట్టు ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాడేపల్లిగూడెంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈనెల 16,17వ తేదీలలో నిర్వహించిన నృత్య కార్యక్రమంలో పాల్గొని 30 గంటల పాటు నిర్విరామంగా జరిగిన నృత్య కార్యక్రమంలో పాల్గొని నృత్య మయూర అవార్డు గెలుపొందిందని తెలిపారు.నిర్వాహకులు అవార్డును అందజేశారన్నారు. అదేవిధంగా అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు భారతీయ సెంట్ రికార్డు ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్ కల్చరల్ టాలెంట్ బుక్ రికార్డులలో పేరు నమోదు చేసి ధృవపత్రాలు జ్ఞాపికలు అందజేసినట్టు తెలిపారు శ్రీ చైతన్య విద్యాసంస్థల డీజీఎం సుధాకర్ మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మీనాక్షి శ్రీని ఘనంగా సత్కరించారు అభినందించారు.తమ పాఠశాలలో విద్యాబోధనతో పాటు ఇతరరంగాలకు సంబంధించిన విజ్ఞానాన్ని కూడా ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నాగారం

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలును నాగారం మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బీఆర్ఎస్,బీజేపీల నుండి దాదాపు 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.వారికిఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, గ్రామ శాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ,ఎలుకకర్నాకర్, గద్దల సైదులు, కొలిపాక సాయి ,పాల్వాయి పరశురాములు, ఆవుల నరేష్, బైరబోయిన మహేశ్, చంద్రశేఖర్, వెంకన్న,మహేశ్, రమేశ్, చిప్పలపల్లి రాజు, సోమయ్య, ముత్తయ్య, వెంకటయ్య, వెంకన్న, వీరయ్య, కృష్ణ వడ్డిగళ్ల బాబు,మధు,నరేశ్, ఉమేశ్, గట్టయ్య పాల్గొన్నారు.





చెత్తబుట్టలో గృహలక్ష్మీ దరఖాస్తులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 15 లక్షల గృహలక్ష్మీ పథకం దరఖాస్తులను రద్దు చేసింది.గృహ నిర్మాణాల కోసం రూ.3 లక్షలు ఇచ్చేందుకు ఈ పథకాన్ని ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది .దీంతో ఈ పథకానికి దరఖాస్తుల వెల్లువెత్తాయి.తాజాగా గృహలక్ష్మీపథకం కోసం బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన 15లక్షల పైచిలుకు దరఖాస్తుల్ని పరిగణించ కూడదని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. వాటి స్థానంలో కొత్తవి తీసుకోవాలని భావిస్తోంది. ఆ పథకానికి వచ్చిన మొత్తం పిటిషన్లలో 12 లక్షలు అర్హమైనవిగా అధికారులు గుర్తించారు.అయితే వాటన్నింటిని ఇప్పుడు చెత్తబుట్టలో వేయనున్నారు.ప్రతి గ్రామంలోనూ గ్రామ సభలు నిర్వహించి అక్కడే దరఖాస్తులు స్వీకరించాలని కొత్త ప్రభుత్వం నిర్ణయించింది.త్వరలోనే గ్రామ సభల తేదీలను ప్రకటించేందుకు కసరత్తు చేస్తున్నది.

బాధితులకు భరోసా కల్పించాలి

- ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి
- ప్రతి పిర్యాదుకు రశీదు ఇవ్వాలి
- ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు, ఫిర్యాదు దారులకు భరోసా, నమ్మకాన్ని కల్పించడం పోలీసు ప్రాథమిక విధి అని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు.పోలీస్ రిసెప్షన్ సెంటర్స్, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టం నిర్వహణపై



మంగళవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన సెట్ కాన్ఫిరెన్స్ ద్వారా పోలీసు అధికారులకు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు, సలహాలు చేశారు..అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల, ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా ఉండాలని పేర్కొన్నారు.పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా పని చేయాలన్నారు. సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవద్దని ఆదేశించారు.అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని రిసెప్షన్ సెంటర్ల నందు మౌలిక వసతులను ఏర్పాటు చేశామన్నారు.ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి ప్రాథమికవిచారణను వేగంగా నిర్వహించాలన్నారు. తద్వారా బాధితులకు ఫిర్యాదుదారులకు భరోసా నమ్మకాన్ని కల్పించాలన్నారు.ప్రతి ఫిర్యాదు అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారులకు రసీదు ఇచ్చి పోలీసు పనితీరు పట్ల పారదర్శకతను చూపాలని తెలిపారు.పిటిషన్ మేనేజ్మెంట్ నిర్వహణ రిసెప్షన్ సెంటర్ నిర్వహ కు సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నామని తెలిపారు.

ప్రతి సోమవారం పోలీస్ ప్రజావాణి...

బాధితుల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి సత్వర పరిష్కారం చూపడానికి గాను ప్రతి సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఫిర్యాదుల నిర్వహణ కోసం సెంట్రల్ కంప్లైంట్ సెల్ సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.వారం రోజులుగా సెంట్రల్ కంప్లైంట్ సెల్ ద్వారా జిల్లా పోలీస్ కార్యాలయం నందు 28 ఫిర్యాదులు పరిశీలించామన్నారు. ప్రజలు సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడి భౌతిక దాడులు చేసుకోవద్దని పేర్కొన్నారు. ప్రజలు సివిల్ తగాదాలు, భూమి సంభందిత సమస్యలను చట్ట ప్రకారం కోర్టుల పర్యవేక్షణలో పరిష్కరించుకోవాలని కోరారు.

టీజీజేఎల్ఏ- 475 రాష్ట్ర కమిటీ ఎన్నిక

- రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కర్నాటి శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

టీజీజేఎల్ఏ- 475 రాష్ట్ర నూతన కమిటిటీ మంగళవారం హైదరాబాద్‌లో డాక్టర్ అందె సత్యం అధ్వర్యంలో ఏకగ్రవంగా ఎన్నుకున్నారు.ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ



నర్సిరెడ్డి విద్యావ్యవస్థ బలోపేతం కోసం తగిన సూచనలు చేశారు. నూతన కమిటీకి ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపార. .రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్స్ జె కురుమూర్తి,కేపీ.శోభన్‌బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా యల్ దేవేందర్, ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల సాయిలు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కర్నాటి శ్రీనివాస్ ,మల్లేపల్లి పూర్ణ చందర్ , రాష్ట్ర కౌన్సిలర్ సిచ్ కృష్ణ లను ఎన్నుకున్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా సంఘం



సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తామని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సమావేశంలో వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని సత్కరించారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్

నవతెలంగాణ-మఠంపల్లి

విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే సహించేది లేదని,చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఓ పీడీ సుందరి కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో 14వ విడత ఉపాధి ఆడిట్ పనులను సామాజిక బృందం తనిఖీ అనంతరం జరిగిన విచారణ సమావేశంలో మాట్లాడారు.29 గ్రామపంచాయతీలో సంవత్సరకాలంలో చేసిన పనులను తనిఖీ చేసిన బృందం సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉపాధి పనులు పకడ్బందీగా చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు,గ్రామ కార్యదర్శులు సమానంతో పని చేయాలని సూచించారు.ఎంపీపీ మూడవ పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో మామిడిజానకిరాములు, హెచ్ఆర్ ప్రవీణ్‌కుమార్,అంబుడ్స్ మెన్ లచ్చీరామ్‌నాయక్, ఏపీఓ ఉమా, ఎంపీఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

నవతెలంగాణ-నేరేడుచర్ల



గర్భిణులు రక్తహీనత రాకుండా చూసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు.మంగళవారం ఆయన నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోగ్యం మహిళ కార్యక్రమ వార్డును, ల్యాబ్,ఫార్మసీని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు రక్తహీనత రాకుండా ఆహారపు అలవాట్లను మార్చు కోవాలని, ఐరన్ ఎక్కువగా ఉన్న ఆకుకూరలు, బెల్లం పట్టీలు తాజా పండ్లు తీసుకోవాలన్నారు.అనంతరం హెూమియో క్లినిక్ ను సందర్శించిన ఆయన దీర్ఘకాలిక వ్యాధులకు మందులు అందించాలని కోరారు.మరి తక్కువ శాతం ఐరన్ ఉన్న వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లు వాడాలన్నారు. గర్భిణులు ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.నాగిని,హోమియో వైద్యాధికారి ఆర్.శృతి, సీహెచ్ఓ ఎస్ శ్రీనివాస్ ,సూపర్వైజర్ డి.శ్యాం సుందర్‌రెడ్డి, బి.జయమ్మ, యూడీసీ సీహెచ్.శ్రీనాథ్, ల్యాబ్ టెక్నీషియన్ టి.జగదీశ్వర్,ఫార్మాసిస్టు హేమలత, నర్సింగ్ ఆఫీసర్ రమాదేవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పరిపాలనలో సుభిక్షంగా రాష్ట్రం

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ ండ్డి, తుంగతుర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు స్థానికుడు సౌమ్యుడు ఎమ్మెల్యే మందుల సామెల్ అక్రమ ఇసుక రవాణాని ఉక్కుపాదంతో అంచి వేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ యుగంధర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇంతమంచి ఎమ్మెల్యేను గెలిపించుకున్న తుంగతుర్తి ప్రజలకు గెలుపుకోసం శ్రమించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ స్పోక్స్‌పర్సన్ సంకెపల్లి సుధీం రెడి కి కాంగ్రెస్ పెద్దలకు కార్యకర్తలకు మేధావులకు పేరుపేరునా ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో నైతే తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే నయా నయీమ్ గాదరి కిషోర్‌కుమార్ పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం నిర్బంధానికి నిరంకుశత్వానికి గురైన తుంగతుర్తికి నేడు కాంగ్రెస్ ఎమ్మెల్యే స్థానిక బిడ్డ సౌమ్యుడు మందుల సామెల్ గెలుపుతో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు వచ్చినట్లైందన్నారు.2016 నుండి తుంగతుర్తి నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణా నిలిపివేయాలని పోరాడు తున్న ఆ పోరాటంలో ఏడి మైనింగ్ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించిన కాంట్రాక్టర్లతో ప్రభుత్వానికి 7 లక్షల రూపాయలను ఫైన్ రూపంలో కట్టించిన అయిన కూడ ప్రభుత్వం ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ తీరు మార్చుకోకుండా అక్రమంగా ఇసుక రవాణా ఆపకుండా అడిగిన ప్రజల మీద తప్పుడు కేసులు పెడుతూ అవినీతిని అక్రమ ఇసుక రవాణా ఆపాలని పోరాడుతున్న నామీద ఎమ్మెల్యే వారి అనుచరులతో అత్యా యత్నం దాడులు చేయించా డన్నారు. కానీ ప్రజల గురించి పట్టించు కోలేదన్నారు. అయిన తుంగతుర్తి ప్రజలు, మేధావులు ఇసుక రవాణా నిలిపివేయాలని పోరాడుతునే ఉన్నారని తెలిపారు.



నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



పబ్లిక్‌క్లబ్‌లో జరుగుతున్న అవినీతి, అవకతవకలపై వెంటనే ఆర్డీఓ విచారణ జరపాలని పబ్లిక్ క్లబ్ సీనియర్ సభ్యులు,సీనియర్ న్యాయవాది నూకల సుదర్శన్‌రెడ్డి,మాజీ కార్యదర్శి బొల్లెద్దు దశరథ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఆ క్లబ్‌ఆవరణలో నిర్వహించిన సభ్యుల సమావేశంలో వారు మాట్లాడారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పబ్లిక్‌క్లబ్ సెక్రెటరీగా కొప్పుల వేణారెడ్డి పనిచేసిన సమయంలో దుకాణ సముదాయం నిర్మాణం చేయడం వలన, జిమ్‌సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా ఆదాయం పెరిగిందని గుర్తుచేశారు.కాగా ప్రస్తుతం క్లబ్ ఆదాయం రూ.లక్షలలో ఉందన్నారు.కానీ ప్రస్తుత సెక్రెటరీ క్లబ్ ఆధాయ, వ్యయాలను కమిటీ సభ్యులకు తెలియజేశామని విమర్శించారు. సెక్రెటరీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.12 నెలలకోసారి జనరల్‌బాడీ మీటింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ సమావేశం నిర్వహించడం లేదన్నారు.పబ్లిక్ క్లబ్ ఫంక్షన్‌హాల్‌కు కాంట్రాక్టర్ రెండేండ్లపాటు చెల్లించాల్సిన అద్దె చెల్లించలేదని, అద్దె వసూలు చేస్తామని చెప్పిన కార్యదర్శి నేటికి వసూలు చేయలేదన్నారు. కావున క్లబ్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలతో పాటు క్లబ్ చైర్మెన్‌పై ఆర్డీఓ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పబ్లిక్ క్లబ్ సభ్యులు ఎల్గూరి చంటిబాబు, శనగాని రాంబాబుగౌడ్, కుమ్మరికుంట్ల లింగయ్య, గవ్వా కేశవరెడ్డి,రావుల రాంబాబునాయుడు,అంజద్‌అలీ,షేక్ సైదులు,రుద్రంగి రవి,నాగులవాసు,రావుల రాంబాబు, యలగందుల సాయినేత, గుణగంటి సైదులు,కుందమల్ల శేఖర్,ఎల్గూరి వెంకటేశం,రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యాసాగర్ జన్మదిన వేడుకల్లో కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



విద్యాసాగర్ జన్మదిన వేడుకలు భువనగిరిలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యాసాగర్ పార్టీ బలోపేతానికి తనవంతు పాత్ర పోషించారన్నారు.

23న క్రిస్మస్ ప్రేమ విందు

నవతెలంగాణ-భువనగిరి



ఈనెల 23న స్థానిక మద్ది నరసింహారెడ్డి గార్డెన్ ఉదయం 11గం నుండి సాయంత్రం 4గం వరకు క్రిస్టమస్ ప్రేమ విందు కార్యక్రమం నిర్వహిస్తున్నామని భువనగిరి కమిటీ అధ్యక్షులు ఏం శౌరయ్య తెలిపారు.. ప్రేమ విందు కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మంగళవారం కలిశారు. ఆయన్ను సన్మానించి అనంతరం ఆహ్వాన పత్రికను క్రైస్తవ పాస్టర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలోకమిటీ అధ్యక్షులుఎం. శౌరయ్య ప్రధాన కార్యదర్శి పి స్టాన్లీ కోశాధికారి పాస్టర్ డానియల్ సలహాదారులు వల్లూరి జానుప్రసాదు సభ్యులు ఆరోగ్యయ్య పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లాను..

అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలపాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో పనిచేసి యాదాద్రి భువనగిరి జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ సమావేశం చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో పని చేయాలని ప్రజలకు తగిన సహకారం అందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని కోరారు. జిల్లా



పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికల సమయంలో కమ్యూనిటీ హాల్ భవనాల శంకుస్థాపనల పై సమీక్ష నిర్వహించాలి

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి... మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇష్టానుసారంగా ప్రొసీడింగ్స్ ఇచ్చి, శంకుస్థాపనలు చేసిందని, వాటిపై సమీక్ష నిర్వహించాల్సిన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎలక్షన్ సమయంలో శంకుస్థాపన చేసిన కుల సంఘాల భవనాలపై జెడ్పీ సమావేశంలో వాడీ, వేడి చర్చ జరిగింది. 15 లక్షల రూపాయలతో నిర్మించాల్సిన కమ్యూనిటీ భవనాలకు కేవలం ఐదు లక్షల రూపాయలు ప్రొసిడింగ్ ఇచ్చి ఎలా నిర్మాణం చేపడతారని సభ్యులు అధికారులను



ప్రశ్నించారు. జెడ్పీచైర్మెన్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ భవనాలకు ప్రొసిడింగ్ వచ్చిన వాటిని, పెద్దమనసు చేసుకొని పూర్తిచేయాలని కోరారు.

రోడ్లు రోడ్లు మరమ్మతులు నూతన రోడ్ల మరమ్మతులు కల్వర్టులపై సమావేశంలో చర్చ జరిగింది. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం మైసమ్మ అధికార పార్టీకి చెందిన కొంత



మంది వ్యక్తులు పది ప్లాట్లను సుమారు 3000 గజాలను ఆక్రమించారని సభలో చౌటుప్పల్ కు సంబంధించిన ప్రజాప్రతినిధులు ఆరోపించారు. అక్రమలపై అధికారులు స్పందించడం లేదన్నారు. వాహన ఫిట్నెస్ కేంద్రం మంజూరై అన్ని పనులు పూర్తయిన వెహికల్ ఫిట్నెస్ సెంటర్ కేంద్రాన్ని ఎందుకు ఇంతవరకు ప్రారంభించడం లేదన్నారు. కాగా పోచంపల్లికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వస్తున్న సందర్భంగా జెడ్పీ సీఈఓ తో పాటు అధికారులందరూ అక్కడికి వెళ్లాల్సి ఉండగా పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమావేశాన్ని మధ్యలోనే ముగించి వేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే సమావేశాన్ని ప్రారంభించి పోచంపల్లికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు, భువనగిరి, యాదగిరిగుట్ట జెడ్పీటీసీలు సుబ్బురు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ, నరేందర్ గుప్తా, వాకిటి పద్మా అనంతరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పీసీఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



తొలిమెట్టు,ఉన్నతి కార్యక్రమాలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గుండాల

తొలిమెట్టు,ఉన్నతి అనే ప్రత్యేక విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని యాదాద్రి జిల్లా సీఎంఓ పెసరు లింగారెడ్డి ఉపాధ్యాయులను కోరారు.ప్రత్యేక పర్యవేక్షణలో భాగంగా మంగళవారం మండలంలోని సుద్దాల,గుండాల ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని క్రమం తప్పకుండా మదింపు చేసి,ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు.10 వ తరగతి విద్యార్థులపైన ప్రత్యేక శ్రద్ధను పెట్టి,లక్ష్య అనే ప్రత్యేక కార్యక్రమం ప్రకారం వంద శాతం ఫలితాలు లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. గుండాల ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఫిజియోథెరపీ కేంద్రాన్ని కూడా పరిశీలించారు.ఈ కేంద్రాన్ని దివ్యాంగులు విరివిగా ఉపయోగించుకునేలా వినియోగంలోకి తేవాలని సూచించారు.ఈకార్యక్రమంలో తొలిమెట్టు మండల నోడల్ అధికారి,సుద్దాల ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్,గుండాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధన్,ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి,మెర్సీ గ్రేసి,యమున తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- రాచకొండ షీ టీం సభ్యుడు అలీమోద్దీన్

నవతెలంగాణ-రామన్నపేట



నేటి సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని, నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాచకొండ షీ టీం సభ్యుడు అలీమోద్దీన్ సూచించారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో షీ టీం సభ్యులు విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాకు బానిసలుగా మారి విద్యార్థులు తమ జీవితాలను ఎలా బలిచేసుకుంటున్నారో క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు, చాటింగ్ వంటివి విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఎదురైతే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే తెలియజేయాలని కోరారు. సోషల్ మీడియా ద్వారా ఎదురయ్యే సమస్యలు, ఫలితాల గురించి విద్యార్థులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మణి, షీ టీం సిబ్బంది శివలింగం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేర్ పట్టణంలో మంగళవారం డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కాలనీ నూతన కమిటీని కాలనీవాసులు ఎన్నుకున్నారు. కమిటీకి అధ్యక్షులుగా గట్టు రాజు, ఉపాధ్యక్షులుగా ఆలేటి సంతోష్ ,న ప్రధాన కార్యదర్శిగా జింకల భరత్, గౌరవ అధ్యక్షులుగా గోరంట్ల రాజు , కోత్వాల రాములు ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గట్టు రాజు , గోరంట్ల రాజు, శీను, రాము,సంతోష్ ,బాలా చారి, వేణు, శీను, సంతోష్, భరత్, టింకు , సోను ,శీను ,మూలాన లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి, కోడిగుడ్లు, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులను చెల్లించాలని కలెక్టరేట్, డీఈఓ కార్యాలయంలో వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో కోడి గుడ్డు 7 రూపాయలకు అమ్ముతుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఐదు రూపాయలు చెల్లించడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాగిజావకు డబ్బులు చెల్లించడం లేదని అన్నారు. కోడి గుడ్ల రేట్లు పెంచి ఇచ్చేంతవరకు గుడ్లు పెట్టబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన పథకాన్ని కార్మికులకు నెలకు రూ.10 వేలు వేతనం ఇస్తామని హామీనిచ్చిందన్నారు. వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ, కోశాధికారి సంధ్యలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కుంభంకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలో మండల కాలం పూజ కార్యక్రమంలో భాగంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ లో బుధవారం నిర్వహించే పల్లి వేట ఈనెల 21 వరకు పంబ అరటు కార్యక్రమానికి రావాల్సిందిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మంగళవారం ఆలయ చైర్మెన్ బెలిదే వెంకటేష్ ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి రెడ్డి సత్యం ట్రెజరర్ శ్యామ్ ఘటాన్ని ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ సభ్యులు చామ రవి, మంచి కొండ వినోద్ ,ఉప్పల రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన బొందుగుల విద్యార్థులు

నవతెలంగాణ-రాజాపేట

ఈ నెల 18న వాసాలమర్రిలోని క్రీడా ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా సాఫ్ట్ బాల్ పాఠశాలల ఎంపిక క్రీడా పోటీల్లో 17 ఏళ్ల విభాగంలో జశ్వంత్, భాను చందర్, భరత్ రెడ్డి, మనోజ్ కుమార్, కావ్య, అనూష, 14 ఏళ్ల విభాగంలో ఉమ, శివ,కార్తిక్, భాను చరణ్ రాజాపేట్ మండలం బొందుగుల ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 21,22,23 తేదీల్లో నిర్మల్ పట్టణంలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా తరుపున ఆడనున్నట్టు తెలిపారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్రఫ్ జానిషేక్, వ్యాయమ ఉపాధ్యాయులు మధు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు.

21న ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 21న ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో 2లోకల్ కంపెనీలో సంబంధించిన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ యాదాద్రి టోల్ ప్లాజా ప్రైవేట్ లిమిటెడ్ గూడూరు కంపెనీ ఆధ్వర్యంలో 8 పోస్టులో గాను టెన్త్, ఇంటర్ కంప్యూటర్ నాలెడ్జ్, డిగ్రీ , చదివిన వారు అర్హులని , జై ఎంటర్ప్రైజెస్ ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూషన్స్ ఆధ్వర్యంలో రెండు పోస్టులకు ఇంటర్వ్యూలు ఉన్నట్లు, ఇంటర్మీడియట్ డిగ్రీ చదివి కంప్యూటర్ నాలెడ్జి ఉండాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్స్ రెండు పోస్టులు, కంప్యూటర్ ఆపరేటర్స్ రెండు పోస్టులు, క్యాషియర్ ఒక పోస్టు, ఐటిఐ టెక్నీషియన్ రెండు పోస్టులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 21న ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు.

కైలాసపురంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్


యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో ఆలేరు సమీప ప్రాంతం కైలాసపురం లోని శ్రీ వాసవి బసవలింగేశ్వర రేణుకా మాత దేవాలయంలో మార్గ శిర మాస మంగళవారం సందర్భంగా దేవాలయ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన మార్కండేయ భక్తులు గంజి విజయ్ కుమార్ సునీత లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి చీరే సారే కార్యక్రమం నిర్వహించారు. బేబీ ప్రియా సారీ సెంటర్ మిర్యాలగూడ వారి వార్షికోత్సవమ్ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ తెలుగు న్యూస్ చానల్ సీఎండీ సామా శ్రీధర్ దంపతులు , జైన శ్రీనివాస్ వసంత, మార్కండేయ, కోడి అరుణ తేజ, ప్రసాద్ రవళి, శ్యామల కిష్టయ్య , తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మతల్లి పండుగలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు మంగళవారం, శ్రీ నిమ్మ గుండ్ల ఎల్లమ్మ తల్లి పండుగ లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ఆలేరు నియోజకవర్గం ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కందుకూరు సర్పంచ్ భీమగాని రాములు, సైదాపురం సర్పంచ్ బీర్ల శంకర్, మాజీ సర్పంచ్ సీసా మనోహర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుజ్జ బలరాం, ఎంపీపీ చీర శ్రీశైలం, కాల్నే స్వామి, గంధ మల్ల రాములు, జాగిలాపురం లక్ష్మీనారాయణ, డీలర్ శంకర్, కొల్లూరు కిష్టయ్య తుంగ అశోక్, కాల్నే రాజు గుండ్లపల్లి భరత్ గౌడ్, పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరుతు, గ్రామంలో ప్రధానమంత్రి వికాసత భారత సంకల్పయాత్ర బృందం, నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ప్రజలని ఉద్దేశించి మాట్లాడారు. కేంద్రం నుండి వస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల కాందేలా చూస్తున్నామన్నారు. జనవరి 25 తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమక్షంలో వివిధ విభాగాలు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, ఎంఏ సలీం , ఎస్బిఐ మేనేజర్, వై చంద్రశేఖర్ , వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు కుంభం, బీర్లకు సన్మానం



బొమ్మలరామారం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, భారీ మెజార్టీతో విజయం సాధించి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బొమ్మలరామారం మండలం ఫక్కీర్ గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గర్ల భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిపాక సాయి ముదిరాజ్ పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గర్ల భరత్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన బీర్ల ఐలయ్యకు ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఇవ్వడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.అనంతరం భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

ఎమ్మెల్యే ఐలయ్యకు సన్మానం

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను బొమ్మలరామారం కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. భారీ మెజార్టీ తో ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా ప్రభుత్వ విప్ పదవి కూడా చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి, ఉప్పల నర్సింహారెడ్డి జేఏసీ కౌన్సిలర్ రాజ్ మల్లారెడ్డి,మర్రి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుంభం,బీర్లకు శుభాకాంక్షలు

భువనగిరిరూరల్ : జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి , ప్రభుత్వ విప్‌గా నియమాకమైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, ఆలేరు నియోజవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసగర్ల చందు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నియోజక వర్గాలను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్, భువనగిరి ఎమ్మెల్యేలను సన్మానించిన రేషన్ డీలర్లు

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, 40 ఏళ్ల చరిత్రను బద్దలు కొట్టిన డైనమిక్ యంగ్ లీడర్ అనిల్ కుమార్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ సంక్షేమ సంఘం తరపున మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలుగల రాజయ్య గౌరవ కార్యవర్గ సభ్యులు అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు అన్ని మండల డీలర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టో పెట్టినరేషన్ డీలర్ కు గౌరవవేతనం రూ.5వేల ఇచ్చి విధంగా కృషి చేయాలని కోరారు. ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా తమ వంతు బాధ్యతగా రాష్ట్ర రేషన్ డీలర్లకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఎమ్మెల్యేకుంభంను సన్మానించిన మలిదశ ఉద్యమకారులు

భువనగిరిలోని రహదారి బంగ్లాలో మంగళవారం స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డిని పీసీసీ మెంబర్ ఉమ్మడి నల్గొండ జిల్లా పరిషత్ మాజీ ప్లానింగ్ కమిటీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల, వెంకటస్వామి యాదవ్‌లను మలిదశ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగు లక్ష్మయ్య, ఎంపీటీసీ మట్ట పారిజాత, శంకర్ బాబులు ఘనంగా సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి అన్ని విధాలుగా అభివృద్ధి చేసే నాయకుడు గెలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే అధికారంలోకి రెండు గ్యారంటీలు



భువనగిరిరూరల్

అమలు చేసిందని, మిగతావి కూడా అమలు చేసి తీరుతుందని, ఇల్లు లేని వారికి కూడా గృహ నిర్మాణం చేపడుతుందని అన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జై భీమ్ ఆటో డ్రైవర్స్ యూనియన్

భువనగిరి జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మంగళవారం భువనగిరిలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి కొమ్ము జగదీష్ బాబు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గూడా నర్సింగరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మెడబోయిన బాలస్వామి, ఉడుత ధనకోటి, సూరారం రాజేష్, ఎండి మాజీద్, భక్తాన్ని ఉప్పలయ్య యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కుంభం అనిల్ కుమార్ రెడ్డికి సన్మానం

స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని మంగళవారం సీపీఐ నాయకులు కలిసి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీపీఐ మిత్ర పక్షాలు భాగస్వామ్యంతో పరస్పర సహకారం ఉండాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ సుదర్శన్, ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య,సలగంజి వీరస్వామి, బోడిగే సుదర్శన్,ఎల్లంకి మహేష్, నరిగే యాదయ్య,కట్ల యాదగిరి, సుద్దాల సాయికుమార్, సలిగంజి కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు చెందిన బిచ్చనేపల్లి శ్రీనివాసరావు, 16వ వార్డు చెందిన మురిసెట్టి జగన్నాథం అనారోగ్యంతో మృతి చెందారు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల మృతి చెందిన కొండ యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎండి రహీం ను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో నీలగిరి విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎంజీయూలో నిర్వహించిన అంతర కళాశాలల హ్యాండ్ బాల్ టోర్నమెంట్ పోటి లో నల్లగొండ జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థి నడ్డి రామకృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి కేరళ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అంతర కళాశాలల క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన రామకృష్ణను కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఓ బండి అశోక్ కుమార్ పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.

పీఠంపై నువ్వా..నేనా..!

- రచ్చ కెక్కుతున్న రగడ
- నేనంటే నేనే అంటూ కొనసాగుతున్న కోల్డ్ వార్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నూతనంగా ఏర్పడిన నందికొండ మున్సిపాలిటీలో అనేక సమస్యలు, టూరిజం ప్రాంతం కావడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న మునిసిపాటీలో నువ్వా నేనా అనే విధంగా టఫ్‌వార్ కొనసాగుంతోంది. నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ అనూష రెడ్డిపై సొంత పార్టీ కౌన్సిలర్లే అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు.11 మంది సభ్యులున్న కౌన్సిల్‌లో బీఆరెస్ 5గురు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. అందులో కాంగ్రెస్ 4గురు నందికొండ చైర్పర్సన్ అనూషరెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం నోటీసును అందజేశారు.

అవిశ్వాస తీర్మానంతో రచ్చకెక్కిన రగడ..

తెలంగాణ మునిసిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్-37 ప్రకారం గత జనవరిలో నందికొండ మున్సిపల్ చైర్పర్సల్ కర్ణ అనూష రెడ్డి పై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని కొనసాగించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన విషయం తెలిసిందే చైర్మన్ పీఠంపై ఉత్కంఠ నెలకొంది నాగార్జునసాగర్ లో రెండు కాలనీలు అందులో పైలాన్,హిల్ కాలనీ కలవు పైలాన్ కాలనీకి చెందిన మహిళ చైర్మన్ గా కర్ణ అనూష రెడ్డి పదవిలో ఉన్నారు. అదే విదంగా అవిశ్వాస తీర్మానం పెడితే ఈ సారి హిల్ కాలానికి చెందిన దళిత మహిళ నాగ శిరీష మోహన్ నాయక్ కు చైర్మన్ పీఠం దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి..హిల్ కాలానికి చైర్మన్ ఇస్తే పైలాన్ కు వైస్ చైర్మన్ ఇవ్వాలని పట్టు బట్టుకుని కూర్చోవడం విశేషం... నందికొండ మున్సిపాలిటీలో రిజర్వేషన్ ప్రకారం మహిళలకు చైర్ పర్సన్ పదవి దక్కే అవకాశం.

యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి

- డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి

నవతెలంగాణ-పెద్దవూర



18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటర్‌గా నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో త్వరలో జరుగబోయే ఎంపీ ఎన్నికల సందర్భంగా బీఎల్ఓలకు నూతన ఓటర్ల నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానంలో ఓటు హక్కు విలువైనదని, ఓటుహక్కుతో దేశ భవిష్యత్తును మార్చుకోవాలని అన్నారు. ఫామ్ 6 ద్వారా నమో దుచేసుకున్న వారి ఓటును బీఎల్ఓలు, సూపర్ వైజర్‌లు ద్వారా ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు 01జనవరి 2024 నాటికీ 18 ఏండ్లు నిండిన యువతి యువకులు నూతన ఓటరుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 06 జనవరి 2024 న ముసాయిదా జాబితా ప్రకటన, 08 ఫిబ్రవరి 2024 న, తుది ఓటరు జాబిత ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కలిగిస్తూ ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూతులెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. త్వరలో స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరునమోదుపై విస్తృత అవగాహన కల్గిఉండాన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ జయశ్రీ, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఓ శైలజ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ఘనంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పండుగలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గ్రాండ్ సెమి క్రిస్మస్ సెలబ్రేషన్ సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగానే పండుగలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ నెల 22వ తేదీన సెమీ క్రిస్మస్ నిర్వహించి పేద క్రిస్టియన్లకు దుస్తులు పంపిణీ చేయాలన్నారు. సాంప్రదాయలకు అనుగుణంగా ఒకరు పండుగలు ఘనంగా జరుపుకొని సంతోషంగా ఉండాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం వచ్చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, అధికారులు, పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాల్గొన్నారు.

నేడు దేశవ్యాప్త సమ్మెకు పిలుపు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నేడు (డిసెంబర్ 20న) మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ దేశ వ్యాప్తంగా ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని టియంయస్ఆర్‌యూ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జరిగే ఒక రోజు సమ్మెను జేయప్రదం చేయాలని మంగళవారం నల్గొండ పట్టణంలో మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటిటివ్ యూనియన్ (సీఐటీయూ) కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్ 1976 ను పునరుద్ధరించి కాపాడాలని కోరారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్‌కు చట్టబద్ధమైన పని విధానాలను రూపొందించాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్ గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు, ఇనిస్టిట్యూషన్స్ లో పనిచేసుకునేందుకు ఉన్న అడ్డంకులు తొలగించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు మార్చుకోకపోతే ఈ ఒక్కరోజు సమ్మెతో ఆపకుండా పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటా. సుధాకర్, జిల్లా అధ్యక్షులు నిరంజన్ చేరిపల్లి,కార్యదర్శి రవి కుమార్ రావుల, కోశాధికారి పొలా రమేష్, ఉపాధ్యక్షులు అనిల్, ఉప కార్యదర్శి జీవన్, కార్యవర్గ సభ్యులు రాంబాబు, నరేష్, ప్రదీప్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ-చింతపల్లి

పోలేమోని లక్ష్మయ్య మృతి చాలా బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన పోలేమోని లక్ష్మయ్య అనారోగ్యంతో నెలరోజుల క్రితం చనిపోయాడు. సమయం లేనందున మంగళవారం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశాడని, ఆయన మొదటగా ఆర్ అండ్ బి లో గ్యాంగ్ మ్యాన్‌గా పని చేశాడని, రిటైర్డ్ అయిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో ఒక బలమైన నాయకుడిగా ఎదిగాడని, నాలుగు సార్లుగా వార్డ్ నెంబర్ గా గెలుపొంది గ్రామానికి ఎనలేని సేవలు చేశాడని వారన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కొండూరు భవాని పవన్, సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ జెడ్పిటిసి హరి నాయక్, సర్పంచి రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, గౌని జంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ డైరెక్టర్ ఉప్పు శేఖర్, చేపూరి వెంకటేష్, పోల మోని శేఖర్,రూప్ సింగ్, కిషన్ నాయక్, బుర్రి వెంకటయ్య గౌడ్, బుర్రి యాదయ్య గౌడ్, కొండ్రెడ్డి రాములు ఉన్నారు.

సామాజిక తనిఖీలో బయటపడిన అవినీతి

- రూ.16.61 లక్షల అవినీతి జరిగినట్టు గుర్తింపు
- సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు

నవతెలంగాణ-శాలిగౌరారం



మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో ఉపాధిహామీ పనులపై సోమవారం నిర్వహించిన 13వ విడత సామాజిక తనిఖీలో అధికారులు రూ.16.61 లక్షల అవినీతి జరిగినట్టుగా గుర్తించారు. ఈ తనిఖీ మండలంలో 2021 నుండి 2023 వరకు మధ్య జరిగిన ఉపాధి హామీ పనులపై జరిపినట్టు తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు అడిషనల్ డీఆర్‌డీఓ ఈ తనిఖీ నిర్వహించినట్టు తెలిపారు. మొత్తం 24 గ్రామాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి రూ.19,61,410 అవినీతి జరిగినట్టుగా గుర్తించినట్టు తెలిపారు. ఆ డబ్బును రికవరీకి ప్రతిపాదించినట్టు తెలిపారు. అలాగే అవకతవకలకు పాల్పడిన పలువురు కార్యదర్శులకు, పీల్డ్ ఆఫీసర్లకు రూ.21 వేలు పెనాల్టీ విధించినట్టు తెలిపారు. ఏపీఓ, ఈసీ, సిఓ, టీఏ, పంచాయతీ సెక్రెటరీలకు సోకాస్ నోటీస్‌లు అందించారు. 15 రోజుల్లోపు వారికి జిల్లా అధికారుల నుండి మెమోస్ వస్తాయని తెలిపారు. గ్రామాల్లో ఫీల్డ్ ఆఫీసర్ చేసిన తప్పులకు రోజువారి కూలీలు నష్టపోతున్నారని, పనిచేసినా కూడా హాజరు వేయక వేతనం రాక ఇబ్బంది పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పనికి రాని వాళ్లకు మాస్టర్‌లో హాజరు వేసి వేతనం చెల్లిస్తున్నారని, వారి మీద చట్టం ప్రకారంగా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపికను ప్రారంభించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో 67వ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలబాలికల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సెలక్షన్ నిర్వహించారు. ఈ సెలక్షన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. చిన్నప్పటి నుంచి క్రీడల్లో విద్యార్థులు ఆసక్తి చూపించాలని కోరారు. క్రీడల్లో రాణించి ఉజ్వల భవిష్యత్తు పొందాలన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. క్రీడాకారులు ఇలాంటి సెలక్షన్లో తమ ప్రతిభ చాటి జట్టులో స్థానం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎంఈఓ బాలాజీ నాయక్ బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షులు వాసుదేవరావు డాక్టర్ ప్రశాంత్ కౌన్సిలర్లు గ్రంథం రామకృష్ణ, జానీ పాషా, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, కోచ్ రామకృష్ణ, డా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి బ్రదర్స్‌కు అర్చకుల ఆశీర్వాదం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణ గ్రామానికి చెందిన రాష్ట్ర ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి చెరువుగట్టు దేవస్థాన అర్చకులు, అధికారులు గ్రామస్తులతో కలిసి మంగళవారం వారి స్వగృహంలో ఘనంగా సన్మానించి వేదమంత్రాలతో ఆశీర్వాద వచనం చేశారు. చెరువుగట్టు ఆలయ చిత్రపటాలను బహూకరించారు. త్వరలోనే చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర స్వామి, రాంబాబు శర్మ సతీష్ శర్మ, ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, కార్యాలయ సూపరిండెంట్ ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్యా, కొండపాకని గూడెం సర్పంచ్ మల్లేష్, ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వ డ్డే భూపాల్ రెడ్డి, చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేత గాని కృష్ణ, నాయకులు గడుసు శశిధర్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పగడాల ముత్తు



నవతెలంగాణ-మర్రిగూడ

పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. ఇటీవల మర్రిగూడ మండలం తానేదారుపల్లి పల్లి గ్రామానికి చెందిన కె. యోనా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అతనికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న పగడాల ముత్తు మంగళవారం యోనా భార్య రాధికకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. రాధిక కుటుంబ సభ్యులు పగడాల ముత్తుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుప్పరి రఘు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యమందించాలి

- ఐఎంఏని కోరిన మంత్రి కోమటిరెడ్డి



నవతెలంగాణ-నల్గొండటౌన్

రోగులకు అనుసంధాంగా ఉంటూ వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి అన్నారు. నల్లగొండ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచి మంత్రి బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంగళవారం నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో హైదరాబాదులో తన నివాసంలో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. సందర్భంగా వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ అధికారంలో వైద్యుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, జిల్లా కోశాధికారి, డాక్టర్ రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

ఎరువుల అమ్మకాలను ఈపీఓఎస్ మిషన్ ద్వారానే చేయాలి

- ఎంఏఓ పురుషోత్తం

నవతెలంగాణ-కేతేపల్లి



విత్తనాలు, ఎరువుల దుకాణదారులు తమ అమ్మకాలను ఈపీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే చెయ్యాలని కేతేపల్లి మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం అన్నారు. కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ఎరువుల దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం కొర్లపాడు గ్రామంలోని వరి నారుమళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో పురుషోత్తం మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో చలి ప్రభావం నుండి వరి నారుమడి రక్షణ, యాసంగిలో చలి ప్రభావం నుండి నారు మడులలో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి మరియు కొన్నిసార్లు నారు చనిపోవటం వంటి వాటిపై రైతులు చేపట్టవలిసిన రక్షణ చర్యలు తీసుకోవాలి అని చెప్పారు.సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి పగటిపూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలని చెప్పారు రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలు తో నారుమడి మీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలి అని అన్నారు.. జింకు లోపం వలన ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయి. కావున జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి అని చెప్పారు.నారు ఆరోగ్యంగా పెరగడడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియా కి 2 గ్రాముల కార్బెండాజిమ్ ం మాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి పిచికారీ చేయాలి అని అన్నారు. కాండం తొలుచు పురుగు బారినుండి కాపాడుకోడానికి కార్బొఫురాన్ 3 జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ర్సయ్య, మాల్సూర్,మహేష్ శ్రీను పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్ఎల్బీసీ సొరంగం, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువలను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ చిట్యాల మండల కౌన్సిల్ సమావేశం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎస్‌కే షరీఫ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అక్బర్, బొడిగె సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మొరిశెట్టి జగన్నాథం మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

రిటైర్డ్ ఉపాధ్యాయులు మొరిశెట్టి జగన్నాథం అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి నల్గొండ నియోజకవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సింగం గౌరయ్య మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-త్రిపురారం

మంగళవారం పెద్ద దేవుల పల్లిలో సీపీఐ(ఎం) నాయకులు సింగం గౌరయ్య (88) అనారోగ్యం తో అకాల మరణం చెందారు. ఆయన మృతికి సంతాపం తెలిపిన సీపీఎం మండల కార్యదర్శి దైద శీను లక్ష్మయ్యలు భౌతిక గాయానికి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఆయన బ్రతికుండగా సిపిఎం పార్టీ కోసం ఎనలేని సేవ చేశారని ఆయన సేవలను కొనియాడారు పెద్దదేవలపల్లిలో రెడ్డి ల్యాబ్ యూనియన్ ఏర్పాటు కోసం ఎనలేని సేవ చేసిన గౌరయ్య గారు మృతి చెందడం యూనియన్ సభ్యులకు తీరనిలోటు అని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో లక్ష్మయ్య, అయిత గాని విష్ణు, అంజయ్య, అంబటి మల్లయ్య, సుధాకర్, వెంకటయ్య, పల్లయ్య , రామచంద్రయ్య, ప్రసాద్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

బక్కమ్మ మృతి బాధాకరం : ఎమ్మెల్యే బాలునాయక్



నవతెలంగాణ-చింతపల్లి

నాదిరి బక్కమ్మ మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాదిరి మల్లేష్ వారి యొక్క తల్లి నాదిరి బక్కమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కొండూరు పవన్, మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం మాజీ సర్పంచ్ నాది రమేష్, గౌను జంగయ్య, కురుమేటి బజారు, డైరెక్టర్ ఉప్పు శేఖర్, బుర్రి యాదయ్య బుర్రి వెంకటయ్య, పోలమోని శేఖర్, ముద్దం శేఖర్, కానుగుల ప్రదీప్, గౌస్ బాష, కాంగ్రెస్ యువజన నాయకులు చిక్కొండ సాయిరాం, కొండ్రెడ్డి రాములు, గౌని జంగయ్య గౌడ్ ఉన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో...వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామ మాజీ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం హైదరాబాదులోని తన ఇంటి ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకుంటానని అన్నారు. సామాన్యులకు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అందుతాయన్నారు. తనపై అనుచరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల వెల్లంల ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మీపతి, వెంబావి సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, పామన గుండ్ల వెంకన్న అద్దెల లింగారెడ్డి రాపోలు నరసింహ, గోపగోని వెంకన్న, తన్నీరు బీక్షం ,కొండే రవి, దొడ్డి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు కుటుంబానికి చెరుపల్లి పరామర్శ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మిర్యాల ప్రకాష్ మాతృమూర్తి మిర్యాల వజ్రమ్మ ఇటీవల మృతిచెందగా.. మంగళవారం వారి కుటుంబ సభ్యులను సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతా రాములు పరామర్శించారు. పేదరికాన్ని ఎదుర్కొంటూ భర్త మరణించిన తరువాత ఆరుగురు పిల్లలతో కుటుంబాన్ని ఒక గాడిలోకి తీసుకువచ్చిన తీరును ఈ సందర్భంగా ఆయన నెమరు వేసుకున్నారు. ఆయన వెంట సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య స్థానిక నాయకులు శీల రాజయ్య పాల్గొన్నారు.



నిరుద్యోగులకు శుభవార్త

చింతపల్లి : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క నిరుద్యోగి కలలు నిజమయ్యే రోజులు అతి సమీపంలోనే ఉన్నాయని నాయీ బ్రహ్మణ సంఘం నాయకులు, దేవరకొండ నిరుద్యోగ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని కానుగుల ప్రదీప్అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో నిరుద్యోగులు అధికమయ్యారని, కెసిఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగ వ్యవస్థ ఆత్మహత్యలకు లోనయ్యారని అమరవీర కుటుంబాలకు మొండి చేయి ఇచ్చారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సోనియా గాంధీ ఆధ్వర్యంలో తెచ్చుకున్న బంగారు తెలంగాణను, అప్పై తెలంగాణగా మరియు నిరుద్యోగుల తెలంగాణ గా మార్చిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని వారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని రైతే రాజు అన్న కలను నెరవేర్చే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వారన్నారు. నియంత పరిపాలనకు ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా తగిన గుణపాఠం చెప్పారని 6 గ్యారంటీలతో ప్రభుత్వం ముందుకు వెళ్లి ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని వారు అన్నారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు అభినందనలు తెలిపారు.

పంచాయతీ రిజర్వేషన్ మారుతుందా..?

- పదేండ్లు కొనసాగింపా..లేక ఈసారి మార్పు ఉంటుందా అని ఆశావహుల్లో ఆందోళన
- ఫిబ్రవరిలో ముగియనున్న పంచాయతీల పదవీకాలం
- ఎన్నికలలో పోటీ చేసేందుకు ఆశావహులు ఏర్పాట్లు
- జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. పదేండ్ల పాటు కొనసాగేనా లేక ఈసారి రిజర్వేషన్ల మార్పు చేస్తారా అనే దానిపై ఆశావహులలో టెన్షన్ మొదలైంది.గత ప్రభుత్వం పదేండ్లపాటు రిజర్వేషన్లు ప్రకటించింది.దీంతో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిజర్వేషన్ కొనసాగుతుందా లేక ఐదేండ్లకే పరిమితం చేసి ఈసారి రిజర్వేషన్లు ప్రకటిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది.ముందుగా పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయి.కానీ రిజర్వేషన్ల విషయంలో మాత్రం సీఎం రేవంత్‌రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఉత్కంఠ మొదలైంది. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి.ఇందులో సగం మంది మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారు.జనవరిలో ఎన్నికలు నిర్వహిస్తారని ప్రచారం జరుగుతుంది.బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఐదేండ్లపాటు రిజర్వేషన్లు ప్రకటించింది.దీనికి సంబంధించిన చట్టం కూడా తీసుకువచ్చింది.దానికి అనుగుణంగా తొలి విడత లోకల్ బాడీ ఎన్నికలు జరిగాయి. ఫిబ్రవరి మాసంలో పంచాయతీ పదవి కాలం ముగియనుండగా. దీంతో రిజర్వేషన్లు కొనసాగిస్తారా..లేక మార్పు చేస్తారా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

ఆశావహులు ఎన్నికలలో పోటీ చేసేందుకు ఏర్పాట్లు.అప్పుడే ఆశావహులు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు.సిట్టింగ్ సర్పంచులతో పాటు కొత్తవాళ్లు కూడా రంగంలోకి దిగేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు సమాచారం.ఇక రిజర్వేషన్లు కొనసాగుతాయా లేఖ మార్పు ఉంటుందా అనే దానిపై స్పష్టత లేదు.గత ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాన్ని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుంద లేక మార్పు చేస్తుందా అనేది తెలియాల్సి ఉంది.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వం తమ మార్కు ఉండాలని భావిస్తుంది. గత ప్రభుత్వం పదేండ్ల పాటు రిజర్వేషన్లు ఖరారు చేసింది.దీనికి సంబంధించి మున్సిపల్ పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకువచ్చింది.ఆ చట్టాన్ని నేటి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కొనసాగిస్తారా లేక చట్టంలో మార్పులు చేర్పులు తీసుకువస్తారా అనేది ఆసక్తికరంగా మారింది.

పదేండ్లపాటు రిజర్వేషన్లు ఉండడంతో...

పదేండ్లపాటు రిజర్వేషన్లు ఉండటంతో సిట్టింగ్లు చాలామంది మరొకసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.వార్డు సభ్యుని కానుంచి మొదలుకొని జెడ్పీ



చైర్మెన్ వరకు పదేండ్లపాటు రిజర్వేషన్ ఉంట్టుంది. మున్సిపల్,మండల,జిల్లా పరిషత్ ఎన్నికలకు ఇంకా టైం ఉంది.కానీ ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీనికి సంబంధించిన కసరత్తులు ప్రారంభమైనట్టు సమాచారం.

జిల్లాలోని మండలాల వారీగా గ్రామపంచాయతీలు ఇలా..

సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి.తండాలను కూడా గ్రామపంచాయతీలుగా చేయడంతో పంచాయతీ ఒక్కసారిగా పెరిగిపోయింది. అనంతగిరి మండలంలో 19 గ్రామపంచాయతీ ఉన్నాయి.నూతనకల్ మండలంలో 17, గ్రామపంచాయతీలు, కోదాడ మండలంలో 16, గ్రామపంచాయతీలు,మట్టంపల్లి మండలంలో 29, గ్రామ పంచాయతీలు మోతే మండలంలో 29, గ్రామపంచాయతీలు, చిలుకూరు మండలంలో 17, గ్రామపంచాయతీలు, తుంగతుర్తి మండలంలో 24, గ్రామ పంచాయతీలు, ఆత్మకూర్ (ఎస్) మండలంలో 30 గ్రామపంచాయతీలు, పెన్ పహాడ్ మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉన్నాయి.చివ్వెంల మండలంలో 31 గ్రామపంచాయతీలు, సూర్యాపేట మండలంలో 23 గ్రామ పంచాయతీలు, తిరుమలగిరి మండలంలో 16 గ్రామ పంచాయతీలు, మద్దిరాల మండలంలో 15 గ్రామ పంచాయతీలు, నేరేడుచర్ల మండలంలో 17 గ్రామ పంచాయతీలు, గరిడేపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలు, మేళ్లచెరువు మండలంలో 14 గ్రామ పంచాయతీలు, నాగారం మండలంలో 14 గ్రామపంచాయతీలు, మునగాల మండలంలో 22 గ్రామపంచాయతీలు, నడిగూడెం మండలంలో 15 గ్రామపంచాయతీలు, పాలకీడు మండలంలో 22 గ్రామపంచాయతీలు, హుజూర్‌నగర్ మండలంలో 11 గ్రామపంచాయతీలు, జాజిరెడ్డిగూడెం మండలంలో 17 గ్రామపంచాయతీలు, చింతలపాలెం మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉన్నాయి.మొత్తం 475 గ్రామపంచాయతీలలో జనవరి మాసంతో పంచాయతీల పదవీకాలం ముగుస్తుంది.ఫిబ్రవరిలో కొత్త పంచాయతీలు కొలువు తీరాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగే మొదటి ఎన్నికలు గ్రామ పంచాయతీ ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఎక్కువగానే ఉంది.గత ప్రభుత్వం తనకు ఉన్న మార్కును చూపించుకుంది.స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు పదేండ్లకు పొడిగించారు.దీనికి సంబంధించిన రిజర్వేషన్లు కూడా ఖరారు చేశారు.ప్రభుత్వం మారడంతో రిజర్వేషన్ కొనసాగిస్తారా లేక పాత ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టానికి శ్రీకారం చుడతారా అనేది వేచి చూడాల్సి ఉంది.

ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదు.
జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి- యాదయ్య

ఎన్నికల రిజర్వేషన్ల గురించి మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు.ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే వాటికి అనుగుణంగా మేము నడుచుకుంటాం. ఎలాంటి ఆదేశాలు వచ్చినా ఎప్పటికప్పుడు ప్రజలకి అందజేస్తాం.

శ్రీనివాసరావు మృతి పట్ల జూలకంటి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన టీఎస్ యూటీఎఫ్ నాయకులు బచుపల్లి శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందగా.. మంగళవారం ఆయన మృతదేహాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వేరేల్లి వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ మాజీ జిల్లా నాయకులు యానాల కృష్ణారెడ్డి, కేతేపల్లి సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య ఉన్నారు.

మనుధర్మాన్ని చెల్లని రూపాయిగా మార్చాలి

- 25న మనస్మృతి దహనం
- జనవరి 26న నియోజకవర్గాలలో సెమినార్
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రపంచంలో ఎక్కడా కుల వ్యవస్థ లేదని, భారతదేశంలో నిచ్చెన మెట్ల వ్యవస్థ సృష్టించిన మనుస్మృతి, మనుధర్మ శాస్త్రాన్ని డిసెంబర్ 25న గ్రామ గ్రామాన దహనం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. మంగళవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం కొండేటి శ్రీను అధ్యక్షతన స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా నిమ్న జాతులను, దళితులను కులం పేరుతో అణచివేతకు గురి చేసిన మనస్మృతి బ్రాహ్మణీయ వాదం ఈ దేశంలో చెల్లని రూపాయిగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్మృతిని దహనం చేసిన డిసెంబర్ 25న దేశవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. నేటికీ దేశంలో కుల అంతరాలు తొలగి పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు, మేధావులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని దీని వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని అన్నారు. జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అన్ని గ్రామాల్లో జయంతి ఉత్సవాలు జరపాలని జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నియోజకవర్గాల్లో సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలవేక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాములు, జిట్టా నగేష్, జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, పేరికే విజయకుమార్, ఉపాధ్యక్షులు బొల్లు రవీందర్, ఒంటెపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, దేవరకొండ రాజు, అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా జలాల సరఫరాకు చర్యలు తీసుకుంటాం

- మిషన్ భగీరథ డివిజనల్ ఇంజనీర్లు రాజ్‌కుమార్, నర్సింహ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలో కృష్ణా జలాలు సరఫరాలో ఉన్న లోపాలను సరిచేసి అన్ని గ్రామాలకు కృష్ణా జలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ ఇంజనీర్ రాజ్ కుమార్ ఇంట్రా డివిజనల్ ఇంజనీర్ నరసింహలు పేర్కొన్నారు. సోమవారం ఆర్అండ్‌బి, సినీ పరిశ్రమల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో కృష్ణా జలాల సరఫరాలో అధికారుల నిర్లక్ష్యంపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అసంతృప్తి వ్యక్తపరచిన సందర్భంలో స్పందించిన డివిజనల్ ఇంజనీర్లు మండలపరిధిలోని ఔర వాణి, చౌడంపల్లి, నార్కట్‌పల్లి, సూర్యనగర్ కాలనీ గ్రామాల్లో మంగళవారం పర్యటించి కృష్ణా జలాల సరఫరాపై పరిశీలించి ఆరా తీశారు. ఔరవాణి గ్రామంలో ట్యాంకులు లీకేజీలు ఉండడంతో వినియోగంలోకి కృష్ణా జలాలు రావడంలేదని, చౌడంపల్లి గ్రామంలో ప్రత్యేకంగా కృష్ణా జలాల కోసం లైన్ ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు అధికారులను కోరారు. నార్కట్ పల్లి పట్టణంలో పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు జరగలేదని , ఇంటింటిక నీటి సరఫరా జరగడం లేదని అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత కృష్ణా జలాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని నవ తెలంగాణతో పేర్కొన్నారు. వీరివెంట గ్రిడ్ ఏఈ రమేష్ ఉన్నారు.



సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతూనే ఉన్నారు

- ఇద్దరి నుండి రూ.1.14లక్షలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు
- లబోదిబోమంటూ పోలీస్‌స్టేషన్‌కు పరిగెత్తిన బాధితులు

నవతెలంగాణ-రామన్నపేట

ఏదో ఒక గ్రామంలో రోజు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్న సంఘటనలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. పోలీసులు, పలు స్వచ్ఛంద సంస్థలు సోషల్ మీడియా వేదికగా అవగాహన కల్పిస్తున్న ఏదో ఒక దగ్గర సైబర్ నెరగాల ఉచ్చులో పడిపోతూనే ఉన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇద్దరు వ్యక్తులు సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి ఒకరు 14వేలు, మరొకరు సుమారు లక్ష రూపాయలు పోగొట్టుకున్నారు. మొదట సైబర్ నెరగాడు ఫోన్ చేసి మీ డ్వాక్రా గ్రూపునకు వడ్డీ తిరిగి వచ్చింది. మీ అకౌంట్లో కొడుతున్నాం.. మీ అకౌంట్లో మినిమం బాలన్స్ ఉంటేనే అమౌంట్ పడుతుంది అని చెప్పారు. మీ అకౌంట్ లో బ్యాలెన్స్ ఉందా అని అడిగి తెలుసుకున్నారు. లేదు అనేసరికి మీకు తెలిసిన వారి అకౌంట్ ఏదైనా ఉందా అందులో వేస్తాం అని తెలిపారు. వారు వారి బంధువుల అకౌంట్ ఇవ్వగానే వారందరితో ఫోన్ కాన్ఫరెన్స్ లోనే మాట్లాడుతూ అమౌంట్ పడింది చూడండి పే అని వస్తుంది దాని నొక్కండి అని చెప్పడం వారిని మాయమాటల్లో పెట్టి పే అనే బట్టను నొక్కించుకొని సుమారు ఐదుసార్లు లక్ష రూపాయలను కాజేశాడు. మరొకరి దగ్గర 14వేలను కాజేశాడు. అనంతరం అకౌంట్లో బ్యాలెన్స్ చూసుకోగా బ్యాలెన్స్ లేకుండా పోయింది. తిరిగి ఫోన్ చేయగా ఫోను స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ కు చేరుకొని వివరాలు చెబుతూ ఫిర్యాదు చేశారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి కే.కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని ఎంజెఆర్ (బీఈడీ) కాలేజీలో నేడు మధ్యాహ్నం ఒకటి గంటకు నిర్వహించబోయే టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మోతె

నల్గొండ ఎంపీ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి నిధులతో మండలపరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో సీసీరోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వారుసభ్యులు రాచకొండ మణెమ్మ, కోల లక్ష్మీ, వై.లక్ష్మారెడ్డి, బట్టిపల్లిసైదులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బట్టిపెళ్లి నాగమల్లయ్య మాజీ వార్డు సభ్యులు కోల లింగయ్య, కోల నర్సయ్య, కన్మంతరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారింగుల లింగమూర్తి, మండవశ్రీనివాస్,కోల ఉపేందర్, కారింగులసైదులు,సీహెచ్.రవి,కారింగుల కిరణ్ పాల్గొన్నారు.

అయ్యప్పలకు అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో 33 వ రోజు అన్నదాత పట్టణ వాస్తవ్యులు రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు వారి కుమార్తె సాయి పుట్టినరోజు సందర్భంగా స్నేహితుడు శివప్రసాద్ గురుస్వామి లలితా దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. దాత దంతాల నాగయ్య దంపతులు ఐదు క్వింటాళ్ల బియ్యం, 20 డబ్బాల మంచినూనె అయ్యప్ప స్వాములు అన్నదానం కోసం దాత కల్లూరి పద్మజ సత్యనారాయణ దంపతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రేపాల ప్రసాదరావు,చల్లా రామ్మూర్తి, బొలిశెట్టి కృష్ణయ్య, బేతవోలు గురుస్వామి, సురభి నర్సయ్య లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు,ఓరుగంటి శ్రీను, సుబ్బిశెట్టిగురుస్వామి, శ్రీను గురుస్వామి, రామనాథం గురుస్వామి, సత్యం గురుస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు రాజీనామా

నవతెలంగాణ-మోతె

బీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానాలు నచ్చక ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ రావిపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు పొడపొంగి ఎలమంచి తెలిపారు .మంగళవారం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇన్ని రోజులు తనకు అన్ని రకాలుగా సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈరోజు నుంచి బీఆర్ఎస్‌కు,నాకు సంబంధం లేదన్నారు.తదుపరి నిర్ణయం కార్యకర్తలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు.

పాఠశాల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే ఫోన్‌కాల్‌తో గంటలోపే పాఠశాలను సందర్శించిన డీఈఓ

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ సమావేశంలో వివిధ శాఖలపై జరిగిన సమీక్ష సమావేశంలో స్పందించిన ఎమ్మెల్యే కస్తూర్బాపాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థినులకు సరైన వసతులు (కిటికీలు, తలుపులు, శానిటేషన్)లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత పాఠశాల ఎస్ఓ మౌనిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో ఫోన్‌లో మాట్లాడి ఎక్కడ ఉన్నా వెంటనే పాఠశాలను సందర్శించి అందులో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.అందుకు స్పందించిన డీఈఓ అశోక్ గంటలోపే పాఠశాలను సందర్శించి ఎస్ఓ మౌనిక తో పాటు విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు డీఈవో మాట్లాడుతూ ఇట్టి సమస్యల గురించి కలెక్టర్‌తో చర్చించి సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఇసుక టిప్పర్ పట్టివేత

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసిన సంఘటన మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామశివారులో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలోకి తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసు సిబ్బంది పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. డ్రైవర్ సైదులు, ఓనర్ వెంకట్, నాగేంద్రలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యవసాయసహకారం సంఘం చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని వినతి

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని బేతవోలు గ్రామంలో ఉన్న వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని మంగళవారం ఆ సంఘం డైరెక్టర్లు జిల్లా సహకార సంఘం చైర్మెన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతవోలు సహకార సంఘం చైర్మెన్అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతనిపై అవినీతి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు,చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టటానికి అవకాశం కల్పించాలని కోరారు. సంఘంలోని 13 మంది డైరెక్టర్లుకు గాను తొమ్మిది మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానానికి రెడీగా ఉన్నారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం డైరెక్టర్లు బజ్జూరి రవీందర్‌రెడ్డి, చందా శ్రీనివాస్,మద్ది సుదర్శన్‌రెడ్డి, పండ్ల శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, అనంత ప్రమీల, శ్రీనివాసు, గంగయ్య, మరియమ్మ, సర్పంచ్ వట్టికూటి చంద్రకళ, నాగయ్య, ఎంపీటీసీ నెమ్మాది సైదాబాబు తదితరులు ఉన్నారు.



శివాలయం హుండీ ఆదాయం రూ.81370

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని భీమలింగేశ్వరస్వామి శివాలయంలో ఆలయ అధికారి వెంకట్‌నారాయణ సమక్షంలో హుండీని తెరిచి లెక్కించారు.నాలుగు నెలల ఆదాయం రూ.81,370 వచ్చినట్లు ఈఓ కొండారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ బెల్లంకొండ అమర్, ధర్మకర్తలు శ్రీనివాసాచారి,రాజు,పుష్పలత, గుండా రమేశ్, పొనుగుపాటి అశోక్,సురేష్, అర్చకులు రెంటాల రవి, సుబ్రహ్మణ్య శర్మ, సిబ్బంది శ్రీనివాసరావు, సీత,నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్‌లో పరిశీలన

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణ పరిధిలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ను నిరంతర వృత్తి నైపుణ్యాభివృద్ధి సీపీడీ సెల్ పరిశీలన బృందం సందర్శించి, ప్రతి తరగతిలో విద్యార్థిని విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను,విద్యార్థులనోటుబుక్స్, జవాబుపత్రాలు,సంబంధిత రికార్డుల ఆధారంగా పరిశీలించారు.ప్రభుత్వం నిర్దేశించిన ఉన్నతి లక్ష్య కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు వై.నర్సకుమారి, పద్మావతి, సైదులు, రషీద్‌ఖాన్, షౌరీ, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, అన్నపూర్ణ, నర్సింహారావు,మాధవి, రవి, కృష్ణప్రసాద్, శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



గడ్డిమోపులు దగ్ధం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని మంగళితండా గ్రామంలో గడ్డిమోపులు దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..ఆంధ్రాకు చెందిన కొంతమంది రైతులు మంగల్ తండా గ్రామంలో సుమారు 100 గడ్డిమోపు కొనుక్కొని ట్రాక్టర్ పై వెళుతున్న క్రమంలో గ్రామంలోని విద్యుత్ వైర్లు తగిలి నిప్పురవ్వలు పడడంతో గడ్డిమోపులు దగ్ధమయ్యాయి. గ్రామస్తులు ఫైర్ సిబ్బంది చరవాణి నెంబర్ తెలియక అనేక ఇబ్బందులు పడ్డారు. ఫైర్ సిబ్బంది వద్ద గతంలో ల్యాండ్ లైన్ నెంబర్ అందరి వద్ద ఉండేది అది కూడా పనిచేయడం లేదు. ఫైర్ సిబ్బంది ఆలస్యంగా రావడంతో పూర్తిగా గడ్డిమోపులు దగ్ధమయ్యాయి.సుమారు రూ.8 వేల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోతున్నారు.



లయన్స్ క్లబ్ చాలెంజర్స్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

లయన్స్‌క్లబ్ చాలెంజర్స్ ఆధ్వర్యంలో ప్రతినెలా ఇస్తున్నట్టుగానే పట్టణంలోని నటరాజ్ థియేటర్ సమీపంలో గల మానసిక వికలాంగుల ఆశ్రమంలో మంగళవారం 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వనం శ్రీకిషన్, వైస్‌ప్రెసిడెంట్ లయన్ సూదిరెడ్డి వెంకటరెడ్డి, లయన్ భీష్మాచార్య, నూతన సభ్యులు శేఖర్, నర్సింహారెడ్డి, శైలజ పాల్గొన్నారు.

లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద విద్యుత్ బకాయిల చెల్లించాలని లైన్‌మెన్ నరసింగరావు దూషించాడని , అతనిపై చర్యలు తీసుకోవాలనికోరుతూ కాలనీవాసులు మంగళవారం విద్యుత్ అధికారి వెంకటేష్ కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు నరసింహ, శ్రీనివాస్, సబ్బల్, సంతోష్, రాములు, హరికృష్ణ, మార్కండేయులు, శ్రీను, బాలకృష్ణ పాల్గొన్నారు.

విజన్ వివేకానంద గురుకులం కోచింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణంలో 5 వ తరగతిలో ప్రవేశం కోసం గురుకులం కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతులమీదుగా మంగళవారం ఎమ్మెల్యే నివాసం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఆలేరు పట్టణ పరిసర గ్రామాల ప్రజలు తమ పిల్లలను కోచింగ్ సెంటర్ కి పంపించి తమ పిల్లల భవిష్యత్తుకు పులబాట వేసుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు సూచించారు..ఈ కార్య క్రమంలో కోచింగ్ నిర్వాహకులు కుంతావత్ కమలాకర్ ,కె. నరేష్ ,తదితరులు పాల్గొన్నారు .మరిన్ని వివరాలకు విఆర్ కళాశాల వద్ద సంప్రదించాలని కోరారు.

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి: ఆర్డీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తమ ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలని ఆర్డీవో చెన్నయ్య అన్నారు. భారత ఎన్నికల కమీషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం స్పెషల్ సమ్మరి రివిజన్- 2024 పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులు, నియోజకవర్గ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1-1-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి అర్హులని అన్నారు. 6-1-2024న సమీకృత ఎన్నికల ముసాయిదా జాబితా విడుదల చేసే నాటి నుంచి 22-1-2024 వరకు ఓటరుగా నమోదు చేసుకోవడానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఇతర అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చెత్త బుట్టలో గృహలక్ష్మి దరఖాస్తులు..!

- జిల్లా వ్యాప్తంగా 90 వేల దరఖాస్తులు
- అర్హత గల దరఖాస్తులు 60,891
- మంజూరు అయినవి 16561

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ఎన్నికల ముందు ప్రవేశపెట్టింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తులను రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. ఆ పథకం స్థానంలో కొత్త పథకాన్ని తీసుకు రావడంతో పాటు దరఖాస్తులను గ్రామసభల ద్వారా తిరిగి తీసుకోవాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 90 వేలకు పైగా దరఖాస్తులు రాగా అందులో అర్హత గల దరఖాస్తులు 60,891 ఉన్నాయి. ఆ అర్హత గల గృహలక్ష్మి దరఖాస్తులు ఇక చెత్తబుట్టలోకి చేరనున్నాయి. ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన ఈ గృహలక్ష్మిపథకానికి దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా గృహలక్ష్మి పథకం కోసం బీఆర్ఎస్ హయాంలో సేకరించిన దరఖాస్తుల్ని పరిగణించకూడదని నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం. పాత దరఖాస్తులను రద్దు చేసి వాటి స్థానంలో కొత్తవి తీసుకోవాలని భావిస్తోంది. ఆ పథకానికి వచ్చిన మొత్తం పిటిషన్లలో అధిక మొత్తంలో అర్హమైనవిగా అధికారులు గుర్తించారు. అయితే వాటన్నింటిని ఇప్పుడు చెత్తబుట్టలో వేయనున్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ సభలు నిర్వహించి అక్కడే దరఖాస్తులు స్వీకరించాలని కొత్త ప్రభుత్వం ఆలోచనలో ఉంది. త్వరలోనే గ్రామ సభల తేదీలను ప్రకటించేందుకు కసరత్తు కూడా ప్రారంభించినట్టు తెలుస్తోంది.

నియోజకవర్గాల వారీగా అర్హత గల దరఖాస్తులు..

నల్లగొండ నియోజక వర్గంలో అర్హత గల దరఖాస్తులు 7,641ఉన్నాయి. అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించి 15,401, మిర్యాలగూడ 9,164, మునుగోడు 7,016, నాగార్జునసాగర్ 11,510, నకిరేకల్ 7,732 అర్హత గల దరఖాస్తులు ఉన్నాయి.

అంగన్వాడీలకు 20 రోజులుగా పాలు బంద్





- చిన్నారులకు బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం ఎలా సాధ్యం..?

నవతెలంగాణ-నార్కట్ పల్లి

తల్లీబిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల్లో సంపూర్ణ ఆరోగ్యం అందే విధంగా పాలు గుడ్లు, మధ్యాహ్న భోజనం బాలామృతం ఇతర బలవర్ధకమైన పోషకాలున్న ఆహారాన్ని అందించడం లక్ష్యంగా ప్రణాళిక రూపొందించుకున్నారు. లక్ష్యం గొప్పది అయినప్పటికీ ఆచరణలో అధికారుల నిర్లక్ష్యం పాలు సరఫరా చేసే గుత్తేదారుల కక్కుర్తితో ఈ నెల ఒకటో తేదీ నుంచి నేటి వరకు అంగన్వాడీ కేంద్రాలకు పాల సరఫరా లేదు.

మండలంలో అంగన్వాడి కేంద్రాల వివరాలు ఇలా..

ఐసిడిఎస్ నకిరేకల్ ప్రాజెక్టు పరిధిలో నార్కట్‌పల్లి మండలంలో నార్కట్ పల్లి అక్కినపల్లి రెండు సెక్టార్లు లలో మొత్తం 70 అంగన్వాడి కేంద్రాలు కొనసాగుతున్నాయి. నార్కట్‌పల్లి మండలములోని (70) అంగన్వాడి కేంద్రముల పరిధిలోని జనాభ, లబ్ధిదారులువివరములు ఆగష్టు 2023 నాటికి మొత్తం లబ్దిదారులు 65.932, 6నెలల నుండి 3సంవత్సరాలోపు పిల్లలు1,515. 3సంవత్సరాల నుండి 6 ఏండ్ల పిల్లలు965, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు 721 ఉన్నారు.

అనుబంధ పోషకాహారము

ప్రతి అంగన్వాడి కేంద్రములో 6 నెలల నుండి 3 సం. లలోపు పిల్లలకు నెలకుబాలామృతం 2.500 కేజీలు... 16 కోడి గుడ్లు పి హెచ్ ఆర్ రూపంలో అందించాల్సి ఉంది.. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రతి గర్భిణి, బాలింతలకు, 3సం. నుండి 5సం. పిల్లలకుకేంద్రం లో వంట చేసి భోజనం అందించాల్సి ఉన్నది.

అంగన్వాడీలకు 20 రోజులుగా పాలు బంద్..

డిసెంబర్ ఒకటో తేదీ నుంచి నేటి వరకు అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా కావలసిన పాలు అందించడం లేదు. చిన్నారులు బాలింతలు గర్భిణీలు, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు బలవర్ధకమైన పోషణాలు కలిగిన పదార్థం పాలు. ప్రతి ఏటా 12 నెలలో సుమారు మూడు నుంచి నాలుగు నెలల పాటు పాలు అందించడంలో నిర్లక్ష్యం జరుగుతూనే ఉందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

చిన్నారులకు బాలింతలకు, గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం ఎలా సాధ్యం..?

అంగన్వాడీ కేంద్రాల ద్వారా బడుగు బలహీన వర్గాల గ్రామీణ ప్రాంత ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో అందిస్తున్న పాల సరఫరా నిలిచిపోవడంతో. సంపూర్ణ ఆరోగ్యం ఎలా లభిస్తుందని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి కేంద్రాలకు పాలు సరఫరా చేయాలని కోరుతున్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జునసాగర్ నియోజకవర్గం, త్రిపురారం మండలం కేంద్రానికి చెందిన ఉడుగుల సునీత కుమారుడు గౌతమ్‌కి కాళ్లు, చేతులు చచ్చుపడి లేవలేని స్థితిలో మంచానికే పరిమితమై బాధపడుతున్నాడు. పేద కుటుంబం కావడంతో ఆసుపత్రిలో చూపించుకోలేక పోతున్నారని తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ పాండురంగారెడ్డి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. ఈ కార్యకర్తలలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, అనుముల అనంత రెడ్డి, భరత్ రెడ్డి, మాజీ కో ఆపరేటివ్ నాగేంద్ర కృష్ణారెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షుడు నయీమ్ పాషా, గోవిందరెడ్డి, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం, మొయిన్ పాషా, రమేష్ చారి, కొండలు, గజ్జల శివానంద రెడ్డి పాల్గొన్నారు.